వేడుకల్లో పాల్గొన్న డీఎంహెచ్‌వో అప్పయ్య, సిబ్బంది

డీఎంహెచ్‌వో కార్యాలయంలో ప్రీక్రిస్మస్ వేడుకలు

ములుగు రూరల్, డిసెంబర్ 22 : క్రిస్మస్ పండుగ సందర్భంగా డీఎంహెచ్‌వో అప్పయ్య ఆధ్వర్యంలో ఆయన కార్యాలయంలో శుక్రవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి వారికి జీసస్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో విపిన్, పవన్‌కుమార్, తిరుపతయ్య, వినోద్, ప్రవీణ్, తిరుపతిరెడ్డి, కిరణ్, సతీశ్, శంకర్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో అన్నదానం

కాటారం, డిసెంబర్ 22: మండల కేంద్రంలోని ఆనంద ధర్మశాస్త్ర అయ్యప్ప ఆలయంలో శుక్రవారం జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేశ్ దంపతులు అన్నదానం చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి స్వామివారికి నైవేద్యం సమర్పించారు. అనంతరం అయ్యప్పస్వాములకు అన్నదానం చేశారు. ఆలయ కమిటీ సభ్యులు జడ్పీ చైర్‌పర్సన్ దంపతులను సన్మానించారు. గురుస్వాములు బచ్చు అశోక్, పీచర రామకృష్ణారావు, జక్కు మొగిలి పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s. Shriram Finance Limited, **MULUGU Branch**. I issue the following notice to general public. My client intends to grant loan to **NAKIRABOINA RAJ KUMAR, S/O. RAMESH,** Resident of H.No. 7-288, Eturunagaram, Mulugu, Mulugu by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes. Mortgages. Sale Agreements Court Attachments. Court Disputes ect., shall be informed to the address mentioned below in writing within 05 Days days from the date of this notice. Otherwise, later objections not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

House with open place bearing No. 7-288/1 to an extent of 73 Sq.Yards or 61.03 Sq.Mtrs., covered with plinth area of 506.39 Sq.feets ground floor and 506.39 Sq.feet of First floor situated at Eturunagaram village and Mandal of Mulugu District within the limits of Grampanchayath, Eturunagaram Village and SRO Mulugu is bounded by: East: MPDO Office, West: Main Road, North: House of Rampur Rajanna, South: House of Rampur Rajanna.

Sd/- NALLELLA SURENDER, NALLELLA SUHAS
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal.Cell: 9849365117

PUBLIC NOTICE

Under the instructions of my client M/s. Shriram Finance Limited, **MULUGU Branch**. I issue the following notice to general public. My client intends to grant loan to **POTHAMSHETTI LAXMI, W/O. VENKATRANGA RAO** Resident of H.No. 3-126/2, Rampur, Govindaraopet, by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes. Mortgages. Sale Agreements Court Attachments. Court Disputes ect., shall be informed to the address mentioned below in writing within 05 Days days from the date of this notice. Otherwise, later objections not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

Open Plot No. 20 to an extent of 170.00 Sq.Yards or 142.8 Sq.Mtrs., and in Sy.No. 29/1/A/లూ situated at Rampur Village of Govindaraopet Mandal and Mulugu District within the limits of Grampanchayath Rampur village and SRO Mulugu is bounded by: East: Land of Goli Shobharani, West: Plot of Gurijala Hanmantha Reddy, North: Plot No. 17, South: 15 feet wide Road.

Sd/- NALLELLA SURENDER, NALLELLA SUHAS
ADVOCATES, H.No. 1-8-489,
Haritha Residency, Balasamudram, HNK,
Warangal.Cell: 9849365117

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★Computer Operators, GNM Nurses, OT-Technicians & Compounders. Cont: Guardian Hospital, Opp: L.B. College, Warangal. Time: 12pm to 2 pm.
NTW-0325

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024, 9640400073.
NT-314374

CHANGE OF NAME

I, **SHINY DOMY** (New Name), previously called **SHAINY MOL V.S.** (Old Name), and R/o. H.No. 1-92/C, Ghanpur (Stn.), Village of Ghanpur (Stn.) Mandal, Jangaon District-506144, T.S., India. and solemnly declare both are same.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

సమస్యలు పరిష్కరించాలి

గోవిందరావుపేట, డిసెంబర్22 : గోపాల మిత్రల సమస్యలను పరిష్కరించాలని శుక్రవారం హైదరాబాద్‌లో మంత్రి సీతక్కకు గోపాలమిత్ర జేఏసీ కన్వీనర్ ఎం రవీందర్ వినతిపత్రం అం దించారు. తమ వేతనాలు పెంచడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు.

ఏజెన్సీలో పోలీసుల అలర్ట్

వెంకటాపురం (నూగూరు)/ వాజేడు, డిసెంబర్ 22 : మావోయిస్టులు భారత్ బంద్‌కు పిలుపునివ్వడంతో ఏజెన్సీలో పోలీసులు అలర్ట్ అయ్యారు. శుక్రవారం వెంకటాపురం మండలం ఆలుబాక, కొత్తపల్లి క్రాస్ రోడ్, వాజేడు మండలంలోని పూసూరు గోదావరి వంతెన సమీపంలోని వాజేడు క్రాస్ రోడ్డు వద్ద, ఎస్సైలు రేఖ అశోక్, చావళ్ల వెంకటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం నుంచి వెంకటాపురం మండలానికి, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంతో పాటు వివిధ ప్రాంతాలకు వచ్చిపోయే వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనుమానితుల నుంచి సమాచారం సేకరించారు. సరైన వాహన పత్రాలు లేనివారికి జరిమానా విధించారు.

టీషర్టుల పంపిణీ

ములుగురూరల్, డిసెంబర్ 22 : రాష్ట్ర స్థాయి సైక్లింగ్ క్రీడలకు ఎంపికైన క్రీడాకారులకు జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు బాదం ప్రవీణ్ టీషర్టులు పంపిణీ చేశారు. క్రీడాకారులకు తనవంతు సహాయంగా టీషర్టులను అందించినట్లు తెలిపారు. బోడ రఘు, రాంబాబు, రాజు, రాజేందర్, శ్రావణ్, శ్రీకాంత్ గౌడ్ ఉన్నారు.

మల్లూరులో సత్యప్రకాశ్ పూజలు

మంగపేట, డిసెంబర్ 22 : మండలంలోని మల్లూరు హేమాచలుడిని శుక్రవారం సినీ నటుడు సత్యప్రకాశ్ దర్శించుకున్నారు. ఆయనకు పూజారులు స్వాగతం పలికారు. అర్చన చేసి తీర్థప్రసాదాలు, స్వామివారి శేషవస్త్రాలు అందజేశారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s. Shriram Finance Limited, **MULUGU Branch**. I issue the following notice to general public. My client intends to grant loan to **NAGULA SRIRANGADAMESWARI, W/O. RAMANACHARI,** Resident of palampeta, Venkatapur, Mulugu by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes. Mortgages. Sale Agreements Court Attachments. Court Disputes ect., shall be informed to the address mentioned below in writing within 05 Days days from the date of this notice. Otherwise, later objections not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

Open plot to an extent of 150.00 Sq.Yards or 126 Sq.Mtrs., in Sy.No. 361/A/ situated at Bandarupalli Village, Mulugu Mandal of Mulugu District within the limits of Grampanchayath Bandarupalli village and SRO Mulugu is bounded by: East: 25 ft. Road, West: Plot No. 122, North: Plot No. 104, South: Plot No. 106.

Sd/- NALLELLA SURENDER, NALLELLA SUHAS
ADVOCATES, H.No. 1-8-489,
Haritha Residency, Balasamudram, HNK,
Warangal.Cell: 9849365117

PUBLIC NOTICE

Under the instructions of my client M/s. Shriram Finance Limited, **MULUGU Branch**. I issue the following notice to general public. My client intends to grant loan to **VANAM RAMULU, S/O. GURUVAIAH** Resident of Banjarupally, Mulugu, Mulugu by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes. Mortgages. Sale Agreements Court Attachments. Court Disputes ect., shall be informed to the address mentioned below in writing within 05 Days days from the date of this notice. Otherwise, later objections not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

House with open place bearing No. 1-41/9/3 to an extent of 283.33 Sq.Yards or 236.86 Sq.Mtrs., RCC covered with plinth area of 492.3 Sq.feet situated at Incherla village of Banjarupalli Grampanchayath, Mulugu Mandal of Mulugu District within the limits of SRO Mulugu is bounded by: East: 30 feet Road, West: Land of Dasari Pentaiah, North: Land of Yadagiri, South: Land of Chennaboina Kumaraswamy.

Sd/- NALLELLA SURENDER, NALLELLA SUHAS
ADVOCATES, H.No. 1-8-489,
Haritha Residency, Balasamudram, HNK,
Warangal.Cell: 9849365117

భూపాలపల్లి దవాఖానలో కొవిడ్ వార్డు

- ఐసొలేషన్ కేంద్రం ఏర్పాటు ■ 30 పడకలు, ఆక్సిజన్ సిద్ధం
- జిల్లాలో ఓ మహిళకు సోకిన కొత్త వేరియంట్

జయశంకర్ భూపాలపల్లి, డిసెంబర్ 22 (నమస్తే తెలంగాణ): కొవిడ్ కొత్త వేరియంట్ ప్రజలను భయాందోళనకు గురి చేస్తోంది. ఓ వైపు చలి తీవ్రం కావడంతో ఈ వేరియంట్ వేగంగా వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని వైద్యులు చెబుతున్నారు. మరోవైపు జిల్లాలోని గణపురం మండలం గాంధీనగర్‌కు చెందిన మహిళకు కొవిడ్ కొత్త వేరియంట్ సోకినట్లు అనుమానించి వరంగల్ ఎంజీఎం దవాఖానలోని ఐసొలేషన్ కేంద్రంలో ఆమెను అబ్జర్వేషన్‌లో ఉంచారు. అప్రమత్తమైన జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు జిల్లా ఆస్పత్రిలో ప్రత్యేక వార్డులను ఏర్పాటు చేశారు. ప్రత్యేక వార్డుల్లో 30 పడకలు, ఆక్సిజన్, మందులు, ర్యాపిడ్ కిట్స్ సమకూర్చుకుంటున్నారు. 30 పడకల వార్డులో ప్రతి బెడ్‌కు ఆక్సిజన్ సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. అదనంగా 20 ఆక్సిజన్ సిలిండర్లను అందుబాటులో ఉంచారు. మాస్కులు, కిట్స్‌ను సిద్ధం చేశారు. జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాల్లో కొవిడ్ ర్యాపిడ్ కిట్స్‌ను అందుబాటులో ఉంచి అనుమానితులకు పరీక్షలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా ఆస్పత్రిలో నిమిషానికి 500 లీటర్ల ఆక్సిజన్ ఉత్పత్తి అయ్యే యూనిట్‌ను ఇప్పటికే ఏర్పాట్లు చేశారు. అత్యవసరమైతే ఈ యూనిట్ ద్వారా ఆక్సిజన్‌ను ఉత్పత్తి చేసి కొవిడ్ వ్యాధిగ్రస్తులకు అందించేలా సిద్ధం చేస్తున్నారు. కొవిడ్ కొత్త వేరియంట్‌తో ఇప్పటివరకు ఎలాంటి ప్రమాదం లేదని, ఎంజీఎం దవాఖానలో గణపురం మండలానికి చెందిన మహిళకు కొవిడ్ కొత్త వేరియంట్ సోకిందా ? లేదా ? ఇతర అనారోగ్య కారణాలు ఉన్నాయా ? తెలుసుకునే పరీక్షలు నిర్వహిస్తున్నారని జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ నవీన్‌కుమార్ తెలిపారు. జిల్లాలో కొవిడ్ కొత్త వేరియంట్ ఎవరికి సోకినా త్వరగా చికిత్సలు అందించి నయం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ మాస్కులు ధరించి, వ్యక్తిగత జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

జిల్లా దవాఖానలో ఏర్పాటు చేసిన కొవిడ్ వార్డు

జిల్లా దవాఖానను సందర్శించిన ఎమ్మెల్యే

జయశంకర్ భూపాలపల్లి, (నమస్తే తెలంగాణ) : ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత గండ్ర సత్యనారాయణరావు తొలిసారిగా శుక్రవారం జిల్లా ఆస్పత్రిని సందర్శించారు. ఆస్పత్రిలో వైద్య సేవలపై ఆరా తీశారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ నవీన్‌కుమార్‌తోపాటు వైద్య అధికారులతో సమీక్ష నిర్వహించారు. కొవిడ్ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే వైద్యాధికారులకు సూచించారు. ఆస్పత్రికి ఇంకా ఎలాంటి సౌకర్యాలు, పరికరాలు కావాలని అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రికి అవసరమయ్యే పరికరాల, సిబ్బంది జాబితా తనకు ఇవ్వాలని, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. జిల్లా ఆస్పత్రి సీటీ స్కాన్, ఎంఆర్ఐ స్కాన్ యంత్రాలు ఏర్పాటు చేసేలా కృషి చేస్తానని అని తెలిపారు.

భక్తులకు మరిన్ని ఏర్పాట్లు

- ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి
- ఐటీడీఏ పీవో అంకిత్‌తో కలిసి మేడారం హరిత వనం, ఆర్టీసీ బస్టాండ్ పరిశీలన

పల్లె హరిత వనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

తాడ్వాయి, డిసెంబర్ 22 : మేడారం మహా జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. శుక్రవారం ఆమె ఐటీడీఏ పీవోతో కలిసి పల్లె హరిత వనాన్ని పరిశీలించారు. పార్కులో భక్తులు సేదతీరే అవకాశం ఉన్నందున మరిన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. జంపన్నవాగు, చిలుకలగుట్ట, కొంగలమడుగు ప్రాంతాల్లో మరిన్ని పార్కులు ఏర్పాటు చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. అనువైన స్థలాలను గుర్తించి త్వరలో పనులు ప్రారంభించాలన్నారు. అనంతరం ఆర్టీసీ అధికారులతో కలిసి కలెక్టర్ బస్టాండ్‌ను పరిశీలించారు. క్యూలైన్ల ఏర్పాటు, టికెట్ కౌంటర్ల ఏర్పాటు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే జాతర పరిసరాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలని పీవో అంకిత్ పంచాయతీరాజ్, రెవెన్యూ, సర్పంచ్, పోలీస్ అధికారులకు సూచించారు. జాతర పరిసరాల్లో ఏర్పాటు చేసే తాగు నీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సరఫరా తదితర విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఐటీడీఏ క్యాంపు కార్యాలయంలో ఆయా శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు జాతర పరిసరాలలో 33 పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశామని, త్వరలోనే పనులను పూర్తి చేస్తామని పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పీవోకు వివరించారు. 15 రోజుల్లో పార్కింగ్ పనులను పూర్తి చేయాలని, బాధ్యతాయుతమై అధికారిని నియమిస్తూ ఆర్డర్ సిద్ధం చేయాలని ఐటీడీఏ స్టాటిస్టికల్ అధికారిని ఆదేశించారు. పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసే భూముల రైతుల జాబితాను సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో వసంతరావు, డీఎస్పీ రవీందర్, పీఆర్ ఈఈ రవీందర్, సీఐ శంకర్, తహసీల్దార్ రవీందర్ ఉన్నారు.

విద్యార్థులు అన్ని రంగాలపై ఆసక్తి కలిగి ఉండాలి

ములుగు రూరల్ : విద్యార్థులు విద్యతో పాటు వివిధ రంగాలపై ఆసక్తి కలిగి ఉండాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం డీఎల్ఆర్ గార్డెన్‌లో జిల్లా యువజన క్రీడల శాఖల ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువజనోత్సవాల్లో భాగంగా కళాకారుల ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహించగా కలెక్టర్ హాజరై మాట్లాడారు. క్రీడలతో నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని, వాటి ద్వారా భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి కొండా వెంకయ్య, డీఎంహెచ్‌వో అప్పయ్య, డీఈవో పాణిని పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ భవేశ్‌మిశ్రా

ఫిబ్రవరి నెలాఖరులోగా పూర్తి చేయండి

అంగన్‌వాడీల్లో అభివృద్ధి పనులపై కలెక్టర్ భవేశ్‌మిశ్రా సమీక్ష

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 22: జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో అభివృద్ధి పనులను ఫిబ్రవరి నెలాఖరులోగా పూర్తి చేయాలని కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్నారు. పోషణ వాటిక అభివృద్ధి పనులపై ఎంపీపీవోలతో శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ భవేశ్‌మిశ్రా మాట్లాడారు. జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలను రూ.10కోట్లతో అభివృద్ధి చేసుకున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఏర్పాటు చేసేందుకు 50 ఎల్ఈడీ టీవీలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, జిల్లా సంక్షేమాధికారి నాగేశ్వరరావు, జడ్పీసీఈవో విజయలక్ష్మీ పాల్గొన్నారు.

ఎంపీల సస్పెన్షన్ అప్రజాస్వామికం

కృష్ణకాలనీ, డిసెంబర్ 22: పార్లమెంట్‌లో ఎంపీలను సస్పెండ్ చేయడం అప్రజాస్వామికమని సీపీఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు. ఎంపీల సస్పెన్షన్‌పై సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం భూపాలపల్లి పట్టణంలోని కారల్ మార్క్స్ కాలనీలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్‌లో భద్రత వైఫల్యంపై చర్చకు అవకాశం ఇవ్వాలని, హోంమంత్రి దానిపై మాట్లాడాలని ప్రతిపక్ష ఎంపీలు డిమాండ్ చేయడంతో 143 మంది ఎంపీలను సస్పెండ్ చేయడం సరికాదన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయన్నారు. సీపీఎం నాయకులు కంపేటి రాజయ్య, పొలం రాజేందర్, వెలిశెట్టి రాజయ్య, ఆతుక్రి శ్రీధర్, ఆకుదారి రమేశ్, మేకల మహేందర్, వంగల లక్ష్మీ, సీహెచ్ రవికుమార్, రాజేందర్, ప్రసాద్ పాల్గొన్నారు.

నర్సరీలను పరిశీలించిన ఎంపీడీవో

కాటారం, డిసెంబర్ 22: మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల్లో నర్సరీలను ఎంపీడీవో శంకర్‌నాయక్ పరిశీలించారు. 2023–24 సంవత్సరానికిగాను 24 జీపీల్లో 2.4లక్షల పాలిథిన్ బ్యాగుల్లో ఎర్రమట్టి, ఎరువులను సరైన మోతాదులో కలిపి నింపాలని సూచించారు. వెయ్యి బ్యాగులకు ఒక బెడ్ తయారు చేసి ఒక్కో బెడ్‌కు మధ్య కనీసం మీటరు దూరం ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఉదయం, సాయంత్రం మాత్రమే షవర్ ద్వారా నీళ్లు పట్టాలని సూచించారు. ఏపీఓ వెంకన్న, కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

చిట్యాల, డిసెంబర్ 22 : మండలంలోని దూత్‌పల్లిలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మౌలిక వసతులను కల్పించాలన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీదేవి, పార్టీ గ్రామ అధ్యక్షుడు చెప్పల శ్రీను, ఆనందం, రాజు, భిక్షపతి, సురేశ్, సంపత్‌రావు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణరావు

గోవుల దాణా వితరణ

గణపురం, డిసెంబర్ 22: మండల కేంద్రంలోని కోటగుళ్ల గోశాల గోవులకు మండల కేంద్రానికి చెందిన దాతలు దాణా శుక్రవారం అందజేశారు. పొట్లూరి సమతా సురేశ్ దంపతుల కూతుళ్లు సుచరిత, సుమన్‌శ్రీ రూ.5వేల విలువైన దాణా బస్తాలను అందించారు. ఆలయ ప్రధాన అర్చకుడు నరేశ్ ఆచార్యులు ఆశీర్వాచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. దాతలకు కోటగుళ్ల ఆలయ పరిరక్షణ సమితి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

కొడుకును హాస్టల్ నుంచి తీసుకురావడానికి వెళ్తూ..

రోడ్డు ప్రమాదంలో తండ్రి మృతి

కాటారం, డిసెంబర్ 22 : కొడుకును హాస్టల్ నుంచి తీసుకురావడానికి వెళ్తుండగా రోడ్డు ప్రమాదంలో తండ్రి మృతి చెందాడు. ఈ ఘటన మండల కేంద్రంలోని పీహెచ్‌సీ వద్ద శుక్రవారం జరిగింది. ఎస్సై అభినవ్ కథనం ప్రకారం.. బొప్పారం గ్రామానికి చెందిన మంథెన రాజయ్య అలియాస్ దేవుడు రాజయ్య(40) జాతర వెళ్లేందుకు కాటారం గిరిజన సంక్షేమ గురుకులంలో చదువుతున్న కుమారుడు దిలీప్‌ను తీసుకొచ్చేందుకు వచ్చాడు. తిరిగి స్వగ్రామానికి వెళ్లేందుకు మండల కేంద్రంలో ఆటో ఎక్కాడు. డ్రైవర్ వేగంగా ఆటో నడుపుతుండగా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఎదుట ఆటో ఫ్రంట్ ఎక్సల్ విరిగి అదుపు తప్పి డివైడర్ రెయిలింగ్‌ను బలంగా ఢీకొట్టింది. దీంతో డ్రైవర్ పక్కనే ఉన్న రాజయ్య తలకు బలమైన గాయాలయ్యాయి. అంబులెన్స్‌లో దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందాడు. మృతుడికి భార్య రత్న, కూతురు, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

విజేతలకు మెమెంటోలు అందిస్తున్న డీడీ పోచం, ఇతర అధికారులు

ముగిసిన జోనల్ స్థాయి క్రీడలు

- వరంగల్, కరీంనగర్ ఉమ్మడి జిల్లాల క్రీడాకారుల ప్రతిభ
- రాష్ట్ర స్థాయికి పలువురి ఎంపిక

ఏటూరునాగారం, డిసెంబర్ 22 : ఏటూరునాగారం కుమ్రంభీం స్టేడియంలో మూడు రోజులుగా గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల జోనల్ స్థాయి క్రీడలు శుక్రవారం ముగిశాయి. ఈ క్రీడల్లో ఉమ్మడి వరంగల్, కరీంనగర్ జిల్లాలకు చెందిన 1,984 మంది క్రీడాకారులు, 165 మంది ఉద్యోగులు పాల్గొన్నారు. వీరిలో పలువురు విద్యార్థులు ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు.

విభాగాల వారీగా గెలుపొందిన పాఠశాలల వివరాలు

17 ఏండ్ల బాలుర విభాగం కబడ్డీలో వరుసగా ఏటూరునాగారం, కొత్తగూడ, 14 ఏండ్ల విభాగంలో ఏటూరునాగారం, కొత్తగూడ, 17 సంవత్సరాల బాలికల విభాగంలో మహబూబాబాద్, భూపాలపల్లి, 14 ఏండ్ల విభాగంలో మేడారం, ఏటూరునాగారం విజేతలుగా నిలిచాయి. ఖో–ఖో 17 ఏండ్ల బాలుర విభాగంలో ఏటూరునాగారం, కొత్తగూడ, 14 సంవత్సరాల విభాగంలో ఏటూరునాగారం, మేడారం, బాలికల విభాగంలో 17 ఏండ్లలో మేడారం, కొత్తగూడ, 14 ఏండ్ల విభాగంలో మేడారం, భూపాలపల్లి నిలిచాయి. వాలీబాల్ 17 సంవత్సరాల బాలుర విభాగంలో ఏటూరునాగారం, పేరూరు, 14 ఏండ్ల విభాగంలో ఏటూరునాగారం, మేడారం, 17 ఏండ్ల బాలికల విభాగంలో మేడారం, కొత్తగూడ, 14 ఏండ్ల విభాగంలో మేడారం, హనుమకొండ గెలుపొందాయి. అథ్లెటిక్స్‌లో పలు జోన్లకు చెందిన క్రీడాకారులు బహుమతులు సాధించారు. విజేతలకు అధికారులతో కలిసి గిరిజన సంక్షేమశాఖ డీడీ పోచం మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిభ కనబర్చిన వారికి ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం ఉంటుందన్నారు. క్రీడాకారులను మరింత ప్రోత్సహించడంలో భాగంగా క్రీడా సామగ్రి, షూ, తదితర వస్తువులు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇక్కడ ఎంపికైన వారు రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొనే విధంగా ఏర్పాట్లు చేస్తామన్నారు. క్రీడల నిర్వహణలో పాల్గొన్న అధికారులు, ఫిజికల్ డైరెక్టర్లు, పీఈటీలు, ప్రధానోపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో ఏటీడీవో దేశీరాం నాయక్, స్పోర్ట్స్ ఆఫీసర్లు కిష్టు నాయక్, ఆదినారాయణ, మోహన్, శ్యామలత, స్కౌట్ మాస్టర్ గోపాల్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, సారంగపాణి, జీసీడీవో సుగుణ పాల్గొన్నారు.

రామప్ప సరస్సు తైబందీ ఖరారు

వెంకటాపూర్, డిసెంబర్ 22 : రామప్ప సరస్సు ఆయకట్టుకు నీరు విడుదల చేయనున్నట్లు డీఈ రవీందర్ తెలిపారు. శుక్రవారం పాలంపేటలోని రైతు వేదికలో ఇరిగేషన్ అధికారులు, అగ్రికల్చర్ ఏవో కల్యాణి ఆధ్వర్యంలో నిర్వహించిన తైబందీ సమావేశంలో డీఈ మాట్లాడారు. యాసంగి పంటకు జనవరి 10న సరస్సు నీటిని విడుదల చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఈ నారాయణ స్వామి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మల్క రమేశ్, బుర్ర రజిత పాల్గొన్నారు.

హరీశ్‌రావుకు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎంపీపీ దంపతులు

హరీశ్‌రావును కలిసిన ఎంపీపీ

ములుగు రూరల్, డిసెంబర్ 22 : సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావును ములుగు ఎంపీపీ శ్రీదేవి సుధీర్‌యాదవ్ శుక్రవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గం నుంచి ఏడోసారి ఎమ్మెల్యేగా గెలుపొందినందుకు ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ములుగు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పటిష్టతకు కృషి చేయాలని, కార్యకర్తలు అధైర్యపడవద్దని హరీశ్‌రావు సూచించినట్లు ఎంపీపీ తెలిపారు.

ఆయిల్‌పామ్ మొక్కలను పరిశీలిస్తున్న అధికారి రమేశ్

ఆయిల్‌పామ్ తోటల పరిశీలన

మహదేవపూర్, డిసెంబర్ 22: మండల కేంద్రంతో పాటు మండలంలోని సూరారం, అంబట్‌పల్లిలో రైతులు సాగుచేస్తున్న ఆయిల్ పామ్ తోటలను శుక్రవారం ఉద్యాన శాఖ మండల అధికారి డీ రమేశ్ రైతులతో కలిసి పరిశీలించారు. ఆయిల్‌పామ్ మొక్కలకు ఆశించే చీడపీడలు, తెగుళ్ల నివారణకు చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. ఉద్యానశాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

భగవద్గీత కంఠస్థ పోటీల్లో సాహిత్య ప్రతిభ

ములుగురూరల్, డిసెంబర్ 22 : భగవద్గీత కంఠస్థ పోటీల్లో జిల్లా కేంద్రంలోని అరవింద పాఠశాల విద్యార్థిని పిట్టల సాహిత్య మొదటి బహుమతిని గెలుపొందింది. గీతా జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని పాఠశాలలో టీటీడీ ఆధ్వర్యంలో గీతా సారాంశంలోని 3వ అధ్యాయం, కర్మయోగంలోని 30 శ్లోకాలపై నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబరిచింది. టీటీడీ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ రామిరెడ్డి కృష్ణమూర్తి సాహిత్యకు భగవద్గీతతో పాటు బహుమతిని అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అక్కల సతీశ్, ధర్మప్రచార పరిషత్ సభ్యులు దేవిరెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు.

షీటీమ్స్ సేవలపై అవగాహన సదస్సు

రేగొండ (గోరికొత్తపల్లి), డిసెంబర్ 22: మహిళల భద్రత కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన షీ టీమ్స్‌పై మండలంలోని జగ్గయ్యపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం అవగాహన కల్పించారు. బాలికలపై లైంగికదాడులు, నేరాలు జరిగితే తమకు సమాచారం ఇవ్వాలని చెప్పారు. 8712658162 నంబర్‌కు వాట్సాప్ చేయాలని సూచించారు. గిరిధర్, కృష్ణ, కుమారస్వామి, శ్రీధర్, దామోదర్, కోటిలింగం, కల్పన, శిరీష, రజిత, ప్రసాద్, సాదిక్, అలి, దేవేంద్రానరేశ్ ఉన్నారు.

సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

వ్యవసాయ శాస్త్రవేత్త ఈఈఐ డైరెక్టర్ జగన్మోహన్‌రెడ్డి

చిట్యాల, డిసెంబర్ 22: వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో మండలంలోని గుంటూర్‌పల్లిలో రైతులకు అవగాహన కల్పించారు. సర్పంచ్ పువ్వాటి రాణీ వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా వ్యవసాయ శాస్త్రవేత్త ఈఈఐ డైరెక్టర్ జగన్మోహన్‌రెడ్డి మాట్లాడారు. రైతులు మారుతున్న కాలంతో పాటు వ్యవసాయంలో నూతన ఆవిష్కరణలు, శాస్త్ర, సాంకేతిక సలహాలు, సూచనలతో అధిక దిగుబడులు సాధించవచ్చని అన్నారు. డ్రోన్ పద్ధతులు పాటించాలని, వ్యవసాయ భూముల్లో మట్టి నమూనాలను పరీక్షించుకోవాలని, మొబైల్ సాంకేతికతతో వాతావరణ మార్పులపై సూచనలు చేశారు. జిల్లా వ్యవసాయాధికారి విజయభాస్కర్, ఈఈఐ అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్ శిరీష, దిలీప్‌కుమార్, నాబార్డ్ అధికారి రవికుమార్, తిరుపతి, సంజీవరావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన స్టాల్స్

నేడు సింగరేణి ఆవిర్భావ దినోత్సవం

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 22: సింగరేణి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో వేడుకలకు శుక్రవారం ఏర్పాట్లను పూర్తి చేశారు. శనివారం వివిధ డిపార్ట్‌మెంట్స్ స్టాల్స్, సేవా ఉత్పత్తులపై వివిధ కళాకృతులను ప్రదర్శించనున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ వేడుకల్లో ఉద్యోగుల కుటుంబాలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని సింగరేణి అధికారులు కోరారు.

నేడు టీఎన్జీవోస్ స్టాండింగ్ కౌన్సిల్ సమావేశం

కృష్ణకాలనీ, డిసెంబర్ 22: తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ (టీఎన్జీవోస్) స్టాండింగ్ కౌన్సిల్ సమావేశం శనివారం జిల్లా కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బూరుగు రవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, కలెక్టర్ భవేశ్‌మిశ్రా, అతిథులుగా టీఎన్జీవోస్ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి మరం జగదీశ్వర్, సహ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, ముత్యాల సత్యనారాయణ గౌడ్, కోశాధికారి ఆర్ శ్రీనివాస్‌రావు హాజరు కానున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో టీఎన్జీవోస్ జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం, ప్రీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. టీఎన్జీవోస్ సభ్యులంతా హాజరు కావాలని కోరారు.